## టెక్నీషియన్సు

ఫొటోగ్రఫీ :
పి. శ్రీధర్
అసిస్టెంటు
మారీ

సంభాషణలు :
కవికోకిల దువ్వూరి రామిరెడ్డి

పాటలు :
కవితా కళానిధి,
బలిజేపల్లి లక్ష్మీకాంతకవి
దైతా గోపాలం

పబ్లిసిటీ :
పేకేటి శివరామం
C. N. కృష్ణస్వామి

మేకప్ :
K. గోపాలరావు
అసిస్టెంట్సు
నాగేశ్వరరావు
శ్రీనివాసన్

అసోసియేటెడ్ డైరెక్టర్ :
E. S. N. మూర్తి

సౌండ్ :
Mr వాల్కే
అసిస్టెంటు
సూర్యనారాయణ

సంగీతము :
ప్రభల సత్యనారాయణ
ఓగిరాల రామచంద్రరావు

ఆర్కెస్ట్రా :
H. M. V. ఆర్కెస్ట్రా

బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ :
Mr. సుబ్బరామన్

ఎడిటింగ్ :
P. V. మాణిక్యం
అసిస్టెంటు
R. M. వేణుగోపాల్

స్టుడియో :
శోభనాచల పిక్చర్సు

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ :
వి. కోటేశ్వరరావు

ప్రొడ్యూసర్ & డైరెక్టర్ :
జి. బలరామయ్య

CITY PRESS, GUNTUR.



ప్రతిభా వారి

# శ్రీ సీతా రామజననం.

Direction
G. BALARAMAIAH.

## 22-11-44 నుండి
## గుంటూరు శ్రీ రాధాకృష్ణా టాకీస్‌లో

## తారాగణం

| | | |
|---|---|---|
| గగ్గయ్య | .... | రావణ; పరశురామ |
| బలిజేపల్లి | .... | విశ్వామిత్ర |
| పారుపల్లి సత్యనారాయణ | .... | వశిష్ఠ |
| తీగెల వెంకటేశ్వర్లు | .... | దశరథ |
| పారుపల్లి సుబ్బారావు | .... | జనక |
| ఎ. నాగేశ్వరరావు | .... | శ్రీరామ |
| బి. యస్. రాజు | .... | లక్ష్మణ |
| లంక సత్యం | .... | మాంత్రికుడు |
| కుంపట్ల | .... | ఋషి |
| నాగేశ్వరరావు | .... | సుమంత |
| కోటీశ్వరరావు | .... | శుక్రాచార్య |
| కమలాకోట్నీస్ | .... | కైక |
| ఋష్యేంద్రమణి | .... | కౌసల్య |
| అన్నపూర్ణ | .... | సుమిత్ర |
| సౌదామిని | .... | రంభ |
| కామాక్షి | .... | మండోదరి |
| చంద్రికళ | .... | వేదవతి |
| కుమారిచంప | .... | చిన్న సీత |
| త్రిపురసుందరి | .... | కల్యాణ సీత |
| బేబీ వసుంధర | .... | చిన్న ఊర్మిళ |
| విజయ | .... | పెద్ద ఊర్మిళ |
| టి. జి. కమలాదేవి | .... | అహల్య |
| రత్నకుమారి | .... | మాయారాక్షసి |
| అంజనీబాయి | .... | ఋషి పత్ని |

ఇంకా సీతారాం, సదాశివరావు, రత్నం, పారిజాతం, కృష్ణవేణి, రాజేశ్వరి, పద్మ మొదలైనవారు.

# శ్రీ సీతారామ జననం

కథ— కోసలాధీశుఁడు దశరధుఁడు పుత్రసంతతికై పత్ని సమేతంగా యజ్ఞయాగాలు పూజాపునస్కారాలు చేసి చేసి విసుగెత్తిపోయాడు సకలైశ్వర్యములతో తులతూగు చక్రవర్తి "సంతానమో" యని కలవరిస్తూయుంటే కూటికి గతిలేని దరిద్ర భిక్షుకులు గంపెడు బిడ్డలతో అటమటించి పోతూయుంటారు. సృష్టి వైచిత్ర్యం! ఎటుచూచినా బిడ్డలు లేని అసంతృప్తితో మనఃశాంతిలేక దశరధుడు వేటకు వెళ్తాడు అరణ్యంలో ఏనుగని భ్రమించి, మునిబాలకుని చంపి అంధఋషి దంపతులచే "పుత్రవియోగమున మరణింతువుగాక" యని శాపము పొందుతాడు. ఒక విధముగా శాపము, పుత్రప్రాప్తికి వరంగా పరిణమించిందని సంతృప్తి పడతాడు లంకేశ్వరుడైన రావణుడు వరగర్వంచే మదించి, రణభేరీ మోగించి ముల్లోకాలు జయిస్తాడు. రాక్షస దుండగముల కంతులేదు.

ప్రియాన్వేషియై పోతూవున్న నలకూబరసతి రంభను మార్గంలో పట్టుకొని రావణుడు బలాత్కారంగా మానభంగంచేసి ఆమెచే శాపం పొందుతాడు.

శ్రీమహాలక్ష్మి యంశచే జన్మించిన మునికన్య వేదవతి మహావిష్ణువున కాత్మసమర్పణముచేసి తపోనిష్ఠయందుంటుంది. త్రిలోకకంటకుడైన రావణుడామెను బలాత్కరించబోతాడు. "నిన్ను సకుటుంబమిత్రసహితంగా నాశనంచేయడానికి నేనే కారణజన్మనౌదు"నని శాపమిచ్చి వేదవతి యోగాగ్నిచే దగ్ధమౌతుంది. జలక్రీడలాడే దేవకన్యలపై మోహంచే స్త్రీరూపం ధరియించి వారిమధ్యచేరి శాపంపొంది వచ్చినదారి పడతాడు రావణుడు.

సాధుహింస - గోహత్యలు ప్రబలి ముక్కోటి దేవతలు, మునులు శ్రీమహావిష్ణువును శరణువేడ్తారు. వైకుంఠధాము డభయహస్తమిస్తాడు.

రావణనాశనమునకై ప్రతీకారవాంఛతో వేదవతి స్వర్ణప్రతిమగా లంకయందుద్భవిస్తుంది. ఉత్పాతములకు భయపడిన మండోదరీ శుక్రాచార్యుల బోధనలవిని ప్రతిమనొక పేటికయందుంచి ప్రవాహంలో వదుల్తాడు రావణుడు.

దశరధుడు కులగురువైన వసిష్టునిచేప్రబోధింపబడి పుత్రికామేష్టియాగంచేసి యజ్ఞపురుషునిచే పాయసంపొందుతాడు.

సంతానహీనుడైన మిధిలానగర చక్రవర్తి జనకుడు తనరాజ్యమున కఱవేర్పడినందున యజ్ఞయాగాలుచేసి దేవతల తృప్తులచేయ నెంచుతాడు.

యజ్ఞపాయస ప్రభావమున కౌసల్య, సుమిత్ర, కైకలు శుభలగ్నముల ప్రసవిస్తారు. శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల జననం. పుష్పవర్షం. జనకునకు నాగేటిచాలునందు పేటిక లభించి స్వర్ణప్రతిమ సజీవంగా నేత్రానందం కలుగజేస్తుంది. "సీత" అని నామకరణంచేసి పెంచుకుంటాడా రాజర్షి. కోసలయందు పుత్రోత్సవం రఘువంశోద్భవుల బాల్యక్రీడలు తలిదండ్రులు హర్షపులకాంకితులౌతారు.

మిధిలయందు జానకి సఖులతో క్రీడాలీలా వినోదాల మునిగి జననీ జనకుల నానందపరుస్తూయుంటుంది. చారుల వలన సీతారామజననం తెలికొనిన రావణుడు వారిని వధించుటకై మాయోపాయములెన్నో పన్ని విఫలుడౌతాడు.

యాగదీక్షా బద్ధుడైన విశ్వామిత్ర మహర్షి యాగవిధ్వంసకులైన మాయారాక్షసుల దుండగాలు సహింపలేక అవతార పురుషుడైన శ్రీరామచంద్రు సహాయమర్ధిస్తాడు. పుత్ర



వియోగం సహించలేని దశరధునెట్లో ఒప్పించి రామలక్ష్మణులను తనతో తీసుకుపోతాడు విశ్వామిత్రుడు. రఘువీరులకు సమస్తాస్త్రశస్త్రములను ప్రసాదిస్తాడు. మార్గమున తాటకవధ. యాగరక్షకులైన రామలక్ష్మణులు మారీచ సుబాహుల మదమణచి మున్యాశీర్వాదం పొందుతారు. నిజపతిచే శిలగా శపింపబడిన అహల్య శ్రీరామపాదరజస్పర్శచే శాపవిమోచన పొందుతుంది.

జనకమహారాజుచే పంపబడిన "సీతాస్వయంవరాహ్వాన పత్రిక" నామోదించి విశ్వామిత్రుడు రామలక్ష్మణుల తోడ్కొని మిధిలానగరం చేరుతాడు.

క్షాత్రపరాక్రమ పరిశీలనమునకు పణముగా నుంచబడిన శివధనుస్సు నెక్కుపెట్టలేకరాజన్యలోకమంతా సిగ్గుపడతారు. మహాగర్వంతోవచ్చిన లంకేశ్వరుడు శివధనుస్సు నెత్తి పైనవైచికొని ఊపిరాడక గిలగిల కొట్టుకొని ప్రాణావశిష్టుడై లంకకు పారిపోతాడు.

గాధినందనుని ఆశీర్వాదంపొంది శ్రీరామచంద్రుడు హరివిల్లు నెక్కుపెట్టి నారిసారించి రెండుఖండములయ్యేలాగ భగ్నంచేస్తాడు. ఆధ్వనికి త్రిలోకాలు దద్దరిల్లుతాయి పూలమాల సంతోషపారవశ్యమైన సీత కోమలపాణిపల్లవమునుండి యెగిరి శ్రీరామకంఠసీమ కురుకుతుంది. దేవదుందుభులు మ్రోగుతవి పుష్పవర్షం.

శివధనస్సు భగ్నమైనదని తెలసిన పరశురాముడు మహాక్రోధంతో వస్తాడు. రాజులంతా పారిపోతారు. కాని కోదండరాముడు పరశురాముని వైష్ణవధనుస్సు నాకర్షించి గర్వభంగం చేస్తాడు....సీతారాముల కళ్యాణం—మంగళం

# పాటలు - పద్యములు

## ప్రార్థన

వందే వందే ముకుంద సురవందిత
పదాంబుజా జయ జయ ॥వందే॥
ఇందిరా సుందరీలపిత హృన్మందిరా
భువనసుందరా ॥వం॥
శంఖ చక్ర గదాపద్మధారీ జగత్త్రయలో శౌరి
సంకలితశుభా సాధుసులభా
జగన్నుతాప్రతిభా జయ జయ ॥వం॥ 1

## దశరథుడు - భార్యలు

లోకబాంధవా దేవా।
నీకృప మాపై । నిలుపుము దేవా ॥లో॥
వంశకర్తవై వరలుదుకాదే
వంశమునిల్పే భారమునీదే ॥లో॥
సుతహీనులకు గతులు లేవుగా
సుతులులేని మా వెతదీర్పగదే ॥లో॥

తులసి ...

సిరితన్ననీవె ఆ హరికి నచ్చితికాదె ।
చిగురుబోణి విష్ణుతులసి ।
శరణన్నవారలకు పెరటిసురభివి నీవె।
కరుణించు మాతల్లి తులసి ।



గౌరీపూజ—

తల్లీ గౌరిదేవి ।
నీ చల్లనిచూపులు చల్లుము మాపై ॥త॥
ఎల్లజగంబుల పాలించెడు నీ
పదపల్లవమే మదిభావింతుము ॥త॥

సాధువు—

మనుజజన్మకి దానధర్మములె
మూలధనంబులు నరులారా ।
నాడు పెట్టనిదీ నేడు పుట్టదురా ।
దావుడుధనమే దానమురా । 2

## రావణుడు - రాక్షసులు

రణభేరి - జయ్ రణభేరి ।
జగత్ప్రియా జయ రణభేరి ।
లంకాధీశుని రణభేరి ।
సప్తసముద్రాలు మావే ।
సప్తద్వీపాలు మావే ।
చరాచరములన్ని మావే ।
భూమ్యాకాశాలు మావే ।
భువనత్రయములు మావే ॥రణ॥
ధర్మములేదూ దానములేదూ । దైవములేదు ।
దయాసత్యములు లేనేలేవు ।
దౌర్జన్యమె మా విజయపతాక ॥రణ॥
విష్ణువు జిష్ణువు ఇంద్రుడు చంద్రుడు ।
దిక్పతులే మా చరణదాసులు ।
నడవండి పొడవండి । ఉరకండి నరకండి ॥రణ॥ 3

రంభ - నాట్యం

మరియాదకాదు పోనీరా ।
మగనాలిజోల నీకేరా ।
పరదారతోటి సరసాలా ।
వరసావావీ లేదటరా ।
జతగాని యువతి పొందు ।
చవిలేని విందు సుఖమటరా ।
మగడు నాకై వేచియుండే ।
అగడుసేయక పోనీరా । 4

రావణుడు - పద్యం

సీ॥ జనకుండు సుతుడును జన్నంబు నేసిన
వనిత వారేమి కావలెనె నీకు
అన్నదమ్ములు సోమయాజులై వెలసిన
చెలువ వారేమి కావలెను నీకు
బావయు మరదియు బవరాన కూలిన
కలికి వారేమి కావలెను నీకు
అల్లుడు మామయు నని ద్రెళ్ళివచ్చిన
భామ వారేమి కావలెను నీకు
తే॥గీ॥ వావివరసలమాట చెప్పకు నెలంత
ఇంత మరుబాటి కెట్లో సహింతుగాక
రంభ చేజిక్కినప్పు దూరకయె విడచె
రావణుండను నింద కోర్వంగ వశమె॥ 5

భిక్షుకులు - పాట

బాబా బహుపేదలము అనాథలము ।
మము పాలింపరా బ్రతికింపరా ॥బా॥



దిక్కులేని పక్షులపైనా
ఒక్కరికైనా దయరాదా ॥బా॥
పిల్లలుగన్న పేదరాలిని
పిలిచి బిచ్చం పెట్టండి
కడుపులో మంట కానరానిదీ
కనికెదు కబళం వెయ్యండీ ॥
పూర్వజన్మమున చేసిన కర్మకు
పుట్టిరి బిడ్డల మందండీ
చేసిన పాపము ఎవ్వరికైనా
చింతలపెట్టక పోదండీ ॥బా॥ 6

కౌసల్య - పద్యం

మ॥ తనకున్ భార్యకు తిండిలేక వలవంతన్
చచ్చిలయున్ చావకు
న్న సిరాధారపు పేదకున్ గలిగెడున్
గంపంత సంతాన మిం
ట నితాంతదారిద్ర్యంబు మూల్గ తిన గట్టన్
దిక్కు లేకుండు ఆ
ధని యిల్లాలగు గొడ్డురాలు భగవత్
సంకల్ప మేమోకదా 7

వేదవతి - పద్యం

గీ। నేను నిజముగ హరినెంచుదాననేని
హరియు నన్నేలకొంట యదార్థమేని
ధాత్రిజన్మించి స్త్రీబంధు మిత్రి పుత్రి
హితయుతంబుగ నిను వధియింతుగాక॥ 8

### కైకేయి - పాట

రారా రారా నాముద్దుల బంగరుపాపా
నా వరాల బంగరు పాపా
చిలుకవుగా రా చిలుకవుగా ముద్దుల
మొలకవుగా జిలిబిలినగవులు చిలుకవుగా
(పాప వరాల పాప)
నా వన్నెల చిన్నెలపాపా పలుకవుగా కులుకవుగా
ఏదీ ఏదీ (నాన్న) పలుకవుగా కులుకవుగా
చందమామ రావోయి జాబిల్లి రావోయి
అందాల పాపాయితోడ నాడ రావోయి
పైడిగిన్నియనిండ పాలవెన్నెల నింపి
అబ్బాయి బొజ్జకు బోయగా రావోయి
హాయి హాయి హాయి అందాల పాపాయి
నిదురపోవోయి నాబంగారు పాపాయి. 9

### సుమిత్ర - పద్యం

దిక్కుదిక్కుల ప్రసరించు తేజమున్న
అఖిల విశ్వంబు తనచేత నణగియున్న
వసుధ సంతానహీనుడౌ వానిగృహము
చిలుకలేని పంజరమట్లు చిన్నబోవు 10

ఎన్నివ్రతములు సలిపినసేమి ఎంత
పుణ్య మార్జించినసునేమి పుత్రహీను
డైన గృహమేధి బ్రతుకు శూన్యంబు వాని
కిహపరంబుల సద్గతు లెటులబించు 11



### వశిష్ఠుడు - పద్యం

విధి నిబద్ధములై వచ్చు వెడలిపోవు
సకల సుఖదుఃఖములు నీ కయాచితముగ
మానవులు బాహ్యకారణమాత్రు లౌకదె
సూత్రధారుండు కదలించు సూత్రగతుల 12

### ఋషులు, దేవతలు - పాట

శరణు శరణు శ్రీహరి
హే వరాత్పరా భక్తవత్సలా
దురాత్ము డా రావణు దురంతములు
భరింపలేము ప్రభో మురారి ॥శ॥
తపోయజ్ఞాది ధర్మకర్మలకు
తావు లేదయ్యెగా
అపారముగ సాధుహింసలును
గోహత్యలును ప్రబలెగా
కృపానిధీ మ మ్మెట్టు లేలెదో
విపన్నులము నిన్నే నమ్మినాము ॥శ॥ 13

### కర్షకులు - పాట

కర్షకా వినవోయి
భూదేవి సేవనమే సుఖజీవనమోయీ
ఇదియే మన తల్లిరా కల్పవల్లిరా
ఇది యాగభూమిరా
మన భోగభూమిరా ॥భూ॥
కలువు కాటకములబాపు
కన్నతల్లిరా
నమ్మి సాగుచేసినచో

నష్టిలేదురా
జీవకోటులకు భుక్తి
దేవతలకు తృప్తి
నాగేటి చాలునందే
మన భాగ్యలక్ష్మిరా ॥భూ॥ 14

శ్రీరామ జన్మోత్సవం - పాట

రారే రారే చూతమురారే
శ్రీరాముని జన్మోత్సవలీల ॥రా॥
అవతరించె వైకుంఠధాముడే
అవనిలోన దశరధరాముడుగా
ఆదిశేషుడే సౌమిత్రి శంఖ
చక్రములె భరత శత్రుఘ్నులు
జనకునింట పెరుగుచుండె లక్ష్మి
సకలలోకమాతా సీతయై

ప్రజలు....

కౌసల్యనోము ఫలియించె
కళ్యాణధాముడుదయించె
మనువంశమెల్ల దీపించె
మాపాలి దైవమగుపించె

ఋషులు....

ధర్మో జయతు రామా
దనుజవిరామా తారకనామా
జై జై రఘుకులసోమా
జై జై దశరధరామా సత్యపరాక్రమరామా



వానరులు

జై జై రఘురామా దశరధరామా
జై జై రామా తారకనామా 15

కౌసల్య - లాలిపాట

రామాలాలీ మేఘశ్యామ లాలీ
తామరాస నయన
దశరధ తనయ లాలీ॥
అద్దాల తొట్టిలో యేమొ అనుమానించావు
ముద్దుపాపడున్నాడని మురిసచూశావు
ఎంతో యెత్తు మరగినావు ఏమీచేతురా
ఇంతుల చేకాకలకు ఎంతోకందేవు 16

మిఠాయి పాట

చిరుతిండి సరుకులు ఎన్నో మేలిరకాలు
చవిగొన్నారంటే చాలు బలేవంటకాలు
మరపురానివి మధురమైనవి
త్వరగా కొనరండి తరిమించిన రావండి
పూరీలు మంచి పేళీలు జంతికలు - బొంగరాలు
బల్ కజ్జికాయలు సొజ్జబూరెలు ఆహా
గరగరైనవి కమ్మనైనవి ధరలు సరసమండి
మరిదొరకని సరుకండి
అరుదైన బొమ్మలున్నాయి ఆటాడు బొమ్మలున్నాయి
బల్ కీలుబొమ్మలు సీలతిప్పితే చాలు
గిర గిర గిర గిర గిర్రున తిరుగుచు
గెంతియాడునండి యీ వింతలు కనరండి

సీత - చెలికత్తెలు - పాట

ఆడుదమా చెలులారా
చెండ్లాడుదమా సఖులార
జాజిపూలబంతీ విరజాజిపూల బంతీ
మల్లెపూలబంతీ చేమంతిపూలబంతి -ఆ-
ఉమామహేశుల ప్రేమలీల
రమారమేశుల రాగలీలా
కమ్మనితావులకై ఝుం ఝుం
ఝుమ్మని తుమ్మెదలు శృతివేయా
కుహూ కుహూ యని కోయిలబోటి
కో కో కో యని కొసరిపాడగా ॥ఆ॥

విశ్వామిత్రుడు - శ్లోకం

కౌసల్యా సుప్రజారామా
పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల
కర్తవ్యం దైవమాహ్నికం

రామ లక్ష్మణులు

శ్లోకం—

గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః

పాట

గురుబ్రహ్మ పరమేశ్వర వందే
నిరంజనా తమోభంజనా శ్రీ -గు-



నాదుబిందు కళామేయ మాయా
వాదభేద విచ్ఛేద విధేయా
వేదవేదాంత విద్యానురూపా
సాధుసుధా చిదానందరూపా 20

అహల్య - పాట

ఆహా నే ధన్యనైతినిగా
తారకనామా శ్రీరామా
పావనమగు నీ పదరజమున నా
పాపంబంతయు తొలగెనుగా
తావకమంగళ రూపమురామా
దర్శించితిగా తరించితిగా -ఆహా-
మౌనినుతా నీ మహిమనుగన
బ్రహ్మాది దివిజులే చాలరుగా
మానిని నే నిన్ దెలియుదునా అభి
మానముంచుమ రఘురామా -ఆహా- 21

---

Distributors :

**POORNA PICTURES,**

**Gandhinagar, BEZWADA.**

సిటీ ముద్రాక్షరశాల, గుంటూరు.